# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 219 | వరంగల్ | శనివారం, 23 మే 2026 | పేజీలు : 02





# మహారాష్ట్ర గవర్నర్‌ను కలిసిన బంజారా సేవా సంఘం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:** తెలంగాణ ప్రభుత్వ మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు, మహారాష్ట్ర గవర్నర్ ను కలిసి మహారాష్ట్ర బంజారాలకు రాజ్యాంగ అధికరణ 342 ప్రకారం షెడ్యూల్ ట్రైబ్ హోదా కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మహారాష్ట్ర శాఖ నాయకులు రాజు నాయక్, ఏఐబిఎస్ ఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు, రాజేష్ రాథోడ్ మాజీ ఎమ్మెల్సీ, బాబురావు పవర్, సుభాష్ తంవర్, రాదేశాం ఆడే, రామారావు మహారాజ్ భటేగాంవంకర్, రవి రాథోడ్, ప్రకాష్ చౌహాన్ ఉన్నారు. దక్కన్ పీఠభూమి ప్రాంతం అంతట మధ్యయుగ కాలం నుండి నివసిస్తున్న బంజారా సమాజం ప్రత్యేక భాష, వేశ ధారణ, సాంప్రదాయము, ఆచార వ్యవహారాలు, వంశ నిర్మాణం మరియు తండాలు అనే ప్రత్యేక నివాస వ్యవస్థను కలిగిన గిరిజన సాంప్రదాయ సమూహమే బంజారా సమాజం. 1891 నుండి 1941 వరకు జరిపిన జన గణన నివేదికలలో వీరి చారిత్రిక ఉనికి విస్తృతంగా నమోదు చేయబడింది. హైదరాబాద్ ప్రభుత్వం, సెంట్రల్ ప్రావిన్స్ మరియు బేరార్ ప్రభుత్వం 1950లో రాజ్యాంగ ఆర్డర్లో బంజారాలను షెడ్యూల్ ట్రైబ్స్ లో చేర్చాలని మొదట సిఫారసు చేశాయి అయితే సమాజాన్ని ఏ మానవ శాస్త్రం లేదా జాతి విభేదాల కారణంగా కాకుండా వలస పాలనలోని క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ 1871 ప్రకారం నోటిఫికేషన్ కారణంగా బంజారా సమాజాన్ని షెడ్యూల్ ట్రైబ్ గా గుర్తించకుండా మిగిలిపోయింది , ఈ విషయాన్ని వివిధ కమిటీలు సిఫారసు చేస్తూ ఈ మినహాయింపు సామాజిక సాంస్కృతిక విభేదాల వల్ల కాకుండా పరిపాలన నిర్లక్ష్యం వల్ల జరిగిందని కావున షెడ్యూల్ ట్రైబ్ హోదా పునరుద్ధరణకు తిరిగి పరిశీలించాలని వివిధ కమిటీలు పేర్కొన్నాయి.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేయాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** త్వరలో జరుగబోయే SIR ప్రక్రియ, ఈ సారి సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి స్థాయిలో డిజిటల్ పద్ధతిలో చేపట్టాబోతునందున, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ ఇంచార్జి లతో కొడకండ్ల బీఆర్ ఎస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని అన్నారు.నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి మారపెల్లి సుధీర్ కుమార్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

## డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం లకవత్ తండా పంచాయతీ పరిధిలోని వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి గుట్ట ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలకు అనుమతులు మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.మైనింగ్ పనుల వల్ల ఆ ప్రాంతంలోని పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉండటమే కాకుండా, పరిసర గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ తెలిపారు. ముఖ్యంగా గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఉనికి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు కొండపై ఉన్న సహజ వనరులపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మైనింగ్ కార్యకలాపాల వల్ల భూగర్భ జలాలు, పంట భూములు మరియు ప్రకృతి వనరులు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజల మనోభావాలు, పర్యావరణ పరిరక్షణ, దేవాలయ పరిరక్షణ, రైతుల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకొని వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి గుట్ట వద్ద మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేసి, ఆ ప్రాంతాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్‌ను డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ కోరారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండలానికి చెందిన లకవత్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడా యాకన్న, మూడో వార్డు సభ్యురాలు లకవత్ వెన్నెల, పొట్టిగుట్ట తండా గ్రామ సర్పంచ్ అనిత,ధరవతే తండా గ్రామ సర్పంచ్ అనిత, నల్లకుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భాస్కర్, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం

- **బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల(క్లస్టర్ ఇంచార్జీలు గ్రామ ఇంచార్జలతో)సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే SIR ప్రక్రియలో కీలకంగా ఉండాలని దొంగఓట్ల ను ఎరివెయ్యాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కార్యక్రమాన్ని ఈసారి పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో విజయవంతం చేయడమే లక్ష్యంగా పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జిల తో కీలక సమీక్షా సమావేశం ఉద్దేశం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడాలంటే ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సవాల్‌గా తీసుకుని విజయవంతం చేయాలి" అని కోరారు.ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి ఇంటికి,ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ సభ్యత్వం చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి మారపెల్లి సుధీర్ కుమార్, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, సొసైటీ చైర్మన్ బొప్పల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కార్ పోతుల వేణు గౌడ్, మాజీ జెడ్పిటిసి పూస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి మండల ముఖ్య నాయకులు, ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి సమన్వయ కమిటీ

పాలకుర్తి వాణి, రాయపర్తి : బీఆర్ఎస్ పార్టీ రాయపర్తి మండల సమన్వయ కమిటీని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. మండల ఇంచార్జిగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,"సమన్వయ కమిటీ మెంబెర్స్ రాయపర్తి మాజీ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,*కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా నియమించారు.



# అగ్నికి ఆహుతైన గడ్డివాములు

**పాలకుర్తి వాణి, చిల్పూర్ :** చిలుపూర్ మండలం నష్కల్ గ్రామంలో శుక్రవారం రైతులు నిల్వ ఉంచుకున్న గడ్డి కట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద వరిగడ్డిని కట్టలుగా తయారు చేసి వాములుగా నిల్వ ఉంచుకున్నారు. దాదాపు పదిమంది రైతులు గత పది రోజులుగా యంత్రాల సహాయంతో సుమారు 400 గడ్డి కట్టలను తమ బావుల వద్ద కుప్పలుగా వేసుకున్నారు. అయితే శుక్రవారం అకస్మాత్తుగా మంటలు చెలరేగి గడ్డి కట్టలతో పాటు సుమారు 20 ఎకరాల మేర ఉన్న తాడి చెట్లు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటన ఎలా జరిగిందన్నది తెలియరాలేదు.ఈ ప్రమాదంలో గాదె నాగేశ్వరరావు, గాదె కాశయ్య రాజు, శంకర్, మానుక రాజేందర్, సట్ల మధుకర్ రెడ్డి, గాదె రాము తదితర రైతులు నష్టపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

# బహుజన రాజ్యాధికారమే టీఆర్పీ లక్ష్యం

**జనగామ, పాలకుర్తి వాణి :** బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేయనున్నట్లు ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం తెలిపారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ల సదానందం మాట్లాడుతూ ప్రతి ఇంటా పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తామని, విద్యార్థి, కార్మిక, మహిళా, యువజన విభాగాలను బలోపేతం చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్, మురళి బైండ్ల, యూత్ జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి బబ్బులు, పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341